సాక్షి తూర్పుగోదావరి

ఆదివారం । 10 । మార్చి । 2024



చిన్నారి గుండెకు ఊపిరి

ఆరోగ్యశ్రీ పథకం ఆ చిన్నారికి ఆయువు పోసింది. భీమవరం జిల్లా నరసాపురానికి చెందిన లక్ష్మీసౌమ్య(6)కు గుండె శస్త్రచికిత్స విజయవంతంగా జరిగింది.


II లో



వెంకన్న క్షేత్రం.. ఆధ్యాత్మిక శోభితం

వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి ఆలయం కిక్కిరిసింది. ఉదయం నుంచీ అధిక సంఖ్యలో భక్తులు గౌతమీ గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించారు.

డెల్టాలకు 8,970 క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి గోదావరి డెల్టా కాలువలకు శనివారం 8,970 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఇందులో తూర్పు డెల్టాకు 2,650, మధ్య డెల్టాకు 1,720, పశ్చిమ డెల్టాకు 4,600 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 9.80 అడుగులుగా నమోదైంది.



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

అందరికీ అందుబాటులో ఇసుక... పారదర్శక విధానంలో ప్రభుత్వం నిర్దేశించిన ధరకే నాణ్యమైన ఇసుక...

తూర్పు గోదావరి జిల్లాలో నియోజకవర్గాల వారీగా రీజనబుల్ రవాణా ఛార్జీలతో కలిపి టన్నుకు ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక ధరల వివరాలు ప్రక్కన ప్రకటిస్తున్నాం. జిల్లాలో ఇంతకన్నా ఎక్కువ ధరకు ఎవరైనా మీమీ నియోజకవర్గాల్లో అమ్మితే SEB ఫోన్ నెంబర్ - 94932 06171 కు ఫిర్యాదు చేయండి.. ఎవరైనా ఇంతకన్నా ఎక్కువ ధరకు అమ్మితే 2 లక్షల వరకు జరిమానా, 2 ఏళ్ల జైలు శిక్ష.. రెండూ విధిస్తారు. అన్ని రీచ్‌ల వద్ద ఇసుక గరిష్ఠ అమ్మకపు ధర టన్నుకు రూ. 475/- మాత్రమే...

★ రాష్ట్రవ్యాప్తంగా ఇసుక మరింత తక్కువ ధరకు అందేలా అన్ని ఓపెన్ రీచ్‌లు అందుబాటులోకి వచ్చాయి..
★ ఇసుక బ్లాక్ మార్కెట్ ట్రాన్స్‌పోర్టర్ల సిండికేట్ లకు చెక్ పెడుతూ మీకు కావలసిన ఇసుక క్వాంటిటీని నేరుగా ఇసుక రీచ్ వద్ద తగినంత అమౌంట్ చెల్లించి పొందగలరు.
★ అందరికీ అందుబాటు ధరలో నాణ్యమైన ఇసుక పారదర్శకంగా అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

10-03-2024

నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర	నియోజకవర్గం పేరు	టన్ను ఇసుక ధర
అనపర్తి	రూ. 595/-	కొవ్వూరు	రూ. 595/-
రాజానగరం	రూ. 690/-	నిడదవోలు	రూ. 630/-
రాజమండ్రి సిటీ	రూ. 720/-	గోపాలపురం	రూ. 680/-
రాజమండ్రి రూరల్	రూ. 720/-		

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గనులు మరియు భూగర్భ శాఖ

ఫిర్యాదుల కోసం టోల్‌ఫ్రీ నెంబర్ 14500
వినియోగదారుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ 93981 89034

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, విద్యుత్, అటవీ పర్యావరణం, సైన్స్ & టెక్నాలజీ, గనులు, భూగర్భ వనరుల శాఖామాత్యులు

న్యూస్‌రీల్

హౌసింగ్ పీడీగా ముత్యాల శ్రీనివాస్



కలెక్టర్ మాధవీలతకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న హౌసింగ్ పీడీ శ్రీనివాస్

సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ముత్యాల శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన కలెక్టర్ కె.మాధవీలతను ఆమె క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని, క్షేత్ర స్థాయి హౌసింగ్ అధికారులు, సిబ్బందితో పాటు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని లక్ష్యాల సాధనకు కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. ఎన్‌టీఆర్ జిల్లా మైలవరం తహసీల్దార్‌గా పని చేస్తున్న శ్రీనివాస్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొంది, జిల్లా హౌసింగ్ పీడీగా నియమితులయ్యారు. ఆయనకు హౌసింగ్ అధికారులు జి.పరశురామ్ తదితరులు అభినందనలు తెలిపారు.

రత్నగిరి.. భక్తఝరి



సత్యదేవుని దర్శనానికి క్యూలో భక్తులు

అన్నవరం: మహాశివరాత్రి పర్వదినం, రెండో శనివారం, ఆదివారం వరుస సెలవుల కారణంగా రత్నగిరికి భక్తులు వేలాదిగా తరలి వస్తున్నారు. శుక్రవారం రాత్రి, శనివారం తెల్లవారుజామున రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వివాహాలు జరిగాయి. ఆ నవదంపతులు పెద్ద సంఖ్యలో సత్యదేవుని దర్శనానికి తరలి వచ్చారు. వీరితో పాటు సాధారణ భక్తులు కూడా రావడంతో రత్నగిరి భక్తజన ప్రవాహాన్ని తలపించింది. సుమారు 40 వేల మంది భక్తులు స్వామి వారిని దర్శించి, పూజలు చేశారు. వ్రతాలు 1,900 జరిగాయి. స్వామివారి ఉచిత దర్శనానికి రెండు గంటలు, రూ.300 టికెట్టుతో ప్రదక్షిణ దర్శనానికి గంట చొప్పున సమయం పట్టింది. సత్యదేవుని దర్శించిన భక్తులు సప్తగోకులంలో ప్రదక్షిణ చేసి, రావి చెట్టు వద్ద జ్యోతులు వెలిగించి పూజలు చేశారు. అన్ని విభాగాల ద్వారా దేవస్థానానికి రూ.45 లక్షల ఆదాయం సమకూరిందని అధికారులు తెలిపారు. సత్యదేవుని నిత్యాన్నదాన పథకంలో 4 వేల మందికి భోజనం పెట్టారు. అమావాస్య కావడంతో ఆదివారం వనదుర్గ అమ్మవారికి ఉదయం 9 గంటలకు ప్రత్యంగిర హోమం నిర్వహించనున్నారు. దీనిలో రూ.750 టికెట్టుతో భక్తులు పాల్గొనవచ్చునని అధికారులు తెలిపారు.



చాగల్లు సభలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య. చిత్రంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్, ఎమ్మెల్యే తలారి వెంకట్రావు, ఎమ్మెల్సీ కౌరు శ్రీనివాస్



చాగల్లు బీసీ ఆత్మీయ సదస్సుకు తరలివచ్చిన బీసీలు

జగన్‌తోనే బీసీల భవిష్యత్



కానూరులో ఆత్మీయ సదస్సుకు హాజరైన బీసీలు





కానూరు సదస్సులో ప్రసంగిస్తున్న కృష్ణయ్య. ఎంపీ మార్గాని భరత్‌రామ్. వేదికపై నిడదవోలు ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు, డాక్టర్ గూడూరి శ్రీనివాస్

- మోసగాళ్లను నమ్మకండి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య
- చాగల్లు, కానూరు ఆత్మీయ సదస్సులకు తరలివచ్చిన జనం

కొవ్వూరు/చాగల్లు/పెరవలి: ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మంత్రులు, ఉప ముఖ్యమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్లు, స్థానిక సంస్థల పదవుల్లో 60 శాతం బీసీలకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఆయా వర్గాలు అండగా నిలవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కోరారు. కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు, పెరవలి మండలం కానూరుల్లో శనివారం నిర్వహించిన బీసీ ఆత్మీయ సమ్మేళన సభల్లో ఆయన ప్రసంగించారు. ''గతంలో మన పిల్లలకు ఏనాడూ ఇంగ్లిష్ మీడియం చదువుల్లేవు. ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు. పేద వాళ్లకు లబ్ధి అందించిన సందర్భాల్లేవు. ఇప్పుడు దేవుడు పంపిన దూత జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా ఇవన్నీ సాధ్యమవుతున్నాయి. 75 ఏళ్ల దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అధికారం, సంపద, విద్యను వెనుకబడిన తరగతులకు అందిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మంత్రివర్గంలో 25 మందికి గానూ 11 మంది బీసీలకు అవకాశం కల్పించిన గొప్ప వ్యక్తి సీఎం జగన్, రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్సీలు, మున్సిపల్, జెడ్పీ చైర్మన్లు, మేయర్లు, ఎంపీపీల్లో బీసీలకు పెద్ద ఎత్తున అవకాశం కల్పించారు. 135 కార్పొరేషన్లలో 55 చోట్ల బీసీ వర్గాల వారే చైర్మన్లుగా ఉన్నారు. బడుగులు అగ్రవర్ణాలతో సమానంగా ఎదగాలన్న మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కలలను సీఎం జగన్ సాకారం చేశారు. పక్కనున్న ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాల్లో ఎంతో వెనుకబడిన కులాల పిల్లలు బాల కార్మికులుగా దయనీయ స్థితిలో బతుకుతున్నారు. మన బిడ్డల భవిష్యత్తు కోసం అమ్మ ఒడి, ఫీజు రీయింబర్స్‌మెంటు, స్కాలర్‌షిప్‌లు ఇస్తూ సీఎం జగన్ తోడ్పాటునందిస్తున్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్నన్ని సంక్షేమ పథకాలు ఏ ఇతర రాష్ట్రంలోనూ అమలు కావడం లేదు. బడుగు, బలహీనవర్గాలకు సముచిత స్థానం, గుర్తింపు కల్పించి, వారి అభ్యున్నతికి పాటు పడుతున్న సీఎం జగన్‌ను, వైఎస్సార్ సీపీ ప్రభుత్వాన్ని మరోసారి బలపరచాలి'' అని కృష్ణయ్య కోరారు. గతంలో అధికారాన్ని అడ్డం పెట్టుకుని కోట్లు కూడగట్టిన పెత్తందార్ల కులాలన్నీ ఒక్కటై వెనుకబడిన వర్గాలను మోసం చేయాలని చూస్తున్నాయని, వారిపై జాగ్రత్తతో వ్యవహరించాలని అన్నారు. ఎన్నికల వేళ పగటి వేషాలు వేసుకుని, మాయమాటలతో భ్రమల్లో పెట్టేందుకు ప్రయత్నిస్తున్న వారిని నమ్మి మోసపోవద్దని బీసీలకు కృష్ణయ్య సూచించారు.

బీసీల పట్ల సీఎం జగన్ నిబద్ధత ఇదీ

వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎప్పుడూ పార్లమెంటు గుమ్మం తొక్కని బీసీలకు ఎంపీలుగా అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకూ ఎంపీ పదవులను వెనుకబడిన తరగతులకే కేటాయించారని, రాష్ట్ర మంత్రివర్గంలో కూడా 68 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు ఉన్నారని, సీఎం జగన్‌కు బీసీల పట్ల ఉన్న నిబద్ధతకు ఇది నిదర్శనమని చెప్పారు. గతంలో చంద్రబాబు బీసీ డిక్లరేషన్ పెట్టి చెత్తబుట్టలో వేశారని, ఎన్నికల సమయంలో బీసీలను ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకున్నారని గుర్తు చేశారు. ఆయనకు ఎన్నికల సమయంలోనే బీసీలు గుర్తుకు వస్తారని విమర్శించారు. సీఎం జగన్ నామినేటెడ్ పోస్టుల్లో సైతం 60 శాతం వెనుకబడిన వర్గాలకే కేటాయించారని చెప్పారు. రాష్ట్రంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా డీబీటీ, నాన్ డీబీటీ పద్ధతుల్లో పేదల ఖాతాల్లో రూ.4.79 లక్షల కోట్లు జమ చేస్తే, ఇందులో 80 శాతం లబ్ధి బీసీలే పొందారనే విషయాన్ని ప్రతి బీసీ గుర్తుంచుకోవాలని కోరారు. చంద్రబాబు హయాంలో 12 శాతం ఉన్న పేదరికం ఇప్పుడు 6 శాతానికి తగ్గిందన్నారు. రాష్ట్రంలో కొత్తగా 351 పరిశ్రమలు రావడం ద్వారా 4 లక్షల మందికి ఉద్యోగావకాశాలు దక్కాయన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిపై పచ్చ మీడియా విషం చిమ్ముతూ చేస్తున్న దుష్ప్రచారాలను సమర్థంగా తిప్పికొట్టాలని, ఎంపీగా తనను, కొవ్వూరు ఎమ్మెల్యేగా తలారి వెంకట్రావును గెలిపించాలని కోరారు.

రూ.1.73 లక్షల కోట్లతో బీసీ సంక్షేమం

చాగల్లు సభలో గోపాలపురం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌చార్జి తలారి వెంకట్రావు మాట్లాడుతూ, బీసీలకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా సీఎం జగన్ రూ.1.73 లక్షల కోట్ల లబ్ధి చేకూర్చారని తెలిపారు. ఇచ్చిన ప్రతి వాగ్దానం అమలు చేసినందుకు ఈసారి 175 స్థానాలూ సీఎం జగన్‌కు ఇవ్వాలని కోరారు. రాజమహేంద్రవరం ఎంపీ స్థానం గతంలో ఉన్నత వర్గాలకే కేటాయించే పరిస్థితి ఉండేదని, వైఎస్సార్ సీపీ మాత్రం ఇక్కడ బీసీకి రెండోసారి అవకాశం కల్పించిందని చెప్పారు. ప్రజలందరికీ మేలు చేసిన ఈ ప్రభుత్వం కోసం రానున్న ఎన్నికల్లో రెండు బటన్లు నొక్కాలని, ఎంపీగా శ్రీనివాస్‌ను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని వెంకట్రావు కోరారు.

చంద్రబాబుకు గుణపాఠం తప్పదు

నిడదవోలు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ, బీసీల కోసం టీడీపీ పాలనలో ఎంత ఖర్చు చేశారు, తమ ప్రభుత్వంలో ఎంత మేలు చేశామనే అంశంపై దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. చంద్రబాబు మోసాలను పసిగట్టిన బీసీలు 2019 ఎన్నికల్లో బుద్ధి చెప్పారని, మళ్లీ ప్రజాకోర్టులో ఆయనకు గుణపాఠం తప్పదని స్పష్టం చేశారు. 2014 ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ పేరుతో 110 హామీలు ఇచ్చిన ఆయన ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. బీసీలు జడ్జిలుగా పనికిరారంటూ సుప్రీంకోర్టు కొలీజియానికే లేఖ రాసిన ఘనుడు చంద్రబాబు అని దుయ్యబట్టారు. టీడీపీ ప్రకటించిన 94 సీట్లలో బీసీలకు 18 మాత్రమే కేటాయించారంటేనే వారిపై ఆయనకు ఎంత గౌరవం ఉందో అర్థమవుతుందన్నారు. బీసీలకు సీఎం వైఎస్ జగన్ రాజ్యాధికారం కల్పించారని, ఆ వర్గాలు ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ వైపే ఉంటారని అన్నారు. గత ప్రభుత్వానికి ఇప్పటికీ ఉన్న వ్యత్యాసాన్ని గుర్తించాలని కోరారు. వైఎస్సార్ సీపీ జిల్లా వైద్య విభాగం అధ్యక్షురాలు అనసూరి పద్మలత మాట్లాడుతూ, జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి గెలిపించుకోవడం ద్వారా మన, పిల్లల భవిష్యత్ బాగుంటుందని అన్నారు.

ఈ సభల్లో రాష్ట్ర తెలుకుల, గాండ్ల కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఎస్.భవానీప్రియ, ఎంపీపీలు మట్టా వీరాస్వామి, జొన్నకూటి పోసిరాజు, మునిసిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి, ఉమ్మడి పశ్చిమ గోదావరి జెడ్పీ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ, పార్టీ నిడదవోలు నియోజకవర్గ పరిశీలకుడు చీర్ల రాధయ్య, సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షుడు పెండ్ర వీరన్న, పెరవలి ఎంపీపీ కార్చెర్ల ప్రసాద్, పార్టీ మండల అధ్యక్షులు చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు, వీరమళ్ళ సత్యనారాయణ, సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి, వివిధ బీసీ కార్పొరేషన్ల డైరెక్టర్లు పొన్నాడ సింహాద్రి, సంసాని రమేష్, వీసం రఘురామ్, అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, అయినం నాగరాజు, మట్టా వెంకట్రావు, పిల్లి తిరుమలరావు, మేకా రాజు, రుత్తల భాస్కరరావు, బత్తి నాగరాజు, పసలపూడి భద్రయ్య, ఏఎంసీ చైర్మన్ వెలగన పోలయ్య, ఉండ్రాజవరం ఎంపీపీ యల్లారేశ్వరి తదితరులు పాల్గొన్నారు. ఈ సభలకు బీసీలు, మైనారిటీలతో పాటు ప్రజలు వేలాదిగా తరలివచ్చారు.

మళ్లీ వంచించేందుకు బాబు కుయుక్తులు

కానూరు సభలో రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ, టీడీపీ అధినేత చంద్రబాబు ఏనాడూ బీసీలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకున్నారని, వారి సంక్షేమాన్ని ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికలు దగ్గర పడుతున్నందున బీసీ డిక్లరేషన్ అంటూ మళ్లీ వంచించేందుకు కొత్త నాటకాలకు తెర లేపారని దుయ్యబట్టారు. అలాంటి వ్యక్తికి జనసేన అధినేత పవన్ కల్యాణ్ వంత పాడటం హేయమన్నారు.

బీసీలందరూ ఏకతాటి పైకి రావాలి

ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్నో పోరాటాలు చేసిన బీసీ నేత ఆర్.కృష్ణయ్యకు పార్లమెంటులో బీసీల వాణి వినిపించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారని అన్నారు. ఎక్కడా రూపాయి అవినీతికి ఆస్కారం లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు.

వెండి చీర, వడ్డాణం సమర్పణ

కాకినాడ రూరల్: జిల్లాలో పురాతన ప్రసిద్ధి చెందిన సర్పవరంలోని రాజ్యలక్ష్మి సమేత భావనారాయణ స్వామి ఆలయంలో అమ్మవారికి కాకినాడకు చెందిన చిక్కాల చౌదరయ్య (తాతాజీ), సత్యపూర్ణలక్ష్మి దంపతులు సుమారు రూ.6.5 లక్షల విలువైన వెండి ఆభరణాలు సమర్పించారు. వెండి చీర, వెండి వడ్డాణంతో పాటు రెండు కర్ణపత్రాలు, రెండు కమల హస్తాలు, రెండు అభయహస్తాలు, బుట్ట చీరాభరణం వంటివి ఏడున్నర కిలోల వెండితో తయారు చేయించారు. పూజల అనంతరం రాజ్యలక్ష్మి అమ్మవారికి శనివారం ఉదయం ఆలయ కమిటీ చైర్మన్ పుల్ల నారాయణ రావు, ఈఓ భీమేశ్వరరావు, అర్చకులకు అందజేశారు. వీటితో పాటు అమ్మవార్ల ఉత్సవమూర్తులకు కూడా వెండి వడ్డాణాలు చేయించారు.



వెండి ఆభరణాలు సమర్పిస్తున్న తాతాజీ

తెలుగు భాష పరిరక్షణపై దృష్టి సారించాలి

మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు



సదస్సును ప్రారంభిస్తున్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

బోట్‌క్లబ్ (కాకినాడ సిటీ): తెలుగు భాష పరిరక్షణపై సాహితీవేత్తలు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. వంగూరి ఫౌండేషన్ 30వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యాన కాకినాడ దంటు కళాక్షేత్రంలో శనివారం నిర్వహించిన అఖిల భారత తెలుగు సాహితీ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తెలుగులో అద్భుతమైన పదాలున్నాయన్నారు. మాతృభాష క్షుణ్ణంగా నేర్చుకొంటే ఇతర భాషలు కూడా ఎంతో తేలికగా నేర్చుకోవచ్చునన్నారు. భాష లేనిదే సినిమాలు, టీవీలు ఏమీ ఉండవన్నారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, ఎందరో సినీ ప్రముఖులకు పుట్టినిల్లు కాకినాడ అని, ఇటువంటి నగరంలో తెలుగు సాహితీ సదస్సు నిర్వహించిన వంగూరి ఫౌండేషన్ అధినేత చిట్టెన్ రాజు అభినందనీయులని వెంకయ్యనాయుడు అన్నారు. కార్యక్రమంలో యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, శాసన సభ మాజీ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్, జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు, నిర్వహణ కమిటీ సభ్యులు మార్ని జానకీరామచౌదరి, వక్కలంక రామకృష్ణ, కాశ్లకూరి శైలజ, వివిధ ప్రాంతాలకు చెందిన సాహితీవేత్తలు పాల్గొన్నారు.





క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్‌తో బాధితులకు బాసట: మంత్రి వేణు



బొర్రా శివకు రూ.2.36 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మంత్రి వేణుగోపాలకృష్ణ

రాజమహేంద్రవరం రూరల్: ఆపదలో ఉన్న బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) బాసటగా నిలుస్తోందని రాష్ట్ర మంత్రి, వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. శనివారం సాయంత్రం స్థానికంగా తన క్యాంపు కార్యాలయంలో రాయుడు పాకలు గ్రామానికి చెందిన బొర్రా శివకు రూ.2.30 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందించారు. ఈ సందర్భంగా మంత్రి వేణు మాట్లాడుతూ బొర్రా శివ న్యూరాలజీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండడంతో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ ద్వారా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అర్జీ ఇచ్చారన్నారు. సీఎం వెంటనే స్పందించి శివ వైద్య ఖర్చుల కోసం రూ.2.30 లక్షలను ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి విడుదల చేశారన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుకు బొర్రా శివ, అతని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే చందన నాగేశ్వర్‌ను ఆయన కార్యాలయంలో కలసి కృతజ్ఞతలు తెలిపారు.

గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

గోకవరం: మండలంలోని భూపతిపాలెం ఏపీఆర్ గురుకుల పాఠశాలలో ఆయా తరగతుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానించినట్లు ప్రిన్సిపల్ బి.రవి శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఐదో తరగతికి 80 సీట్లు, ఆరు, ఏడు, ఎనిమిదో తరగతుల్లో ఖాళీలకు గాను తగిన అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఐదో తరగతిలో ప్రవేశానికి గుర్తింపు పొందిన పాఠశాలలో 2023–24లో నాల్గవ తరగతి, ఆరో తరగతికి ఐదో తరగతి, ఏడో తరగతికి ఆరో తరగతి, ఎనిమిదో తరగతికి 2023–24లో ఏడో తరగతి విద్య అభ్యసించి ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల సంవత్సర ఆదాయం రూ.లక్షకు మించకుండా, తెల్ల రేషన్‌కార్డు కలిగి ఉండాలన్నారు. అలాగే రాష్ట్రంలోని ఏడు ఏపీఆర్ జూనియర్ కళాశాలలు, నాగార్జునసాగర్‌లోని ఏపీఆర్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానించారన్నారు. సంబంధిత వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 31 వరకూ గడువు ఉందని, దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ 25న ఆయా జిల్లా కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. ఇతర వివరాలకు పాఠశాలలో సంప్రదించాలన్నారు.

బెల్లం ఊట ధ్వంసం

తొండంగి: మండలంలోని జీఎం పేటలో సారా తయారీ కోసం డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన 3,400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామని ఎస్ఈబీ ఇన్‌చార్జి ఎస్‌హెచ్‌ఓ పి.చిట్టిబాబు శనివారం తెలిపారు. ఎస్ఈబీ అడిషనల్ ఎస్పీ ఆదేశాల మేరకు డీటీఎఫ్ బృందం తీరప్రాంత గ్రామాల్లో దాడులు నిర్వహించిందన్నారు. జీఎం పేటలో సుమారు 12 డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన బెల్లం ఊటను ధ్వంసం చేశామన్నారు.

చిన్నారి గుండెకు ఊపిరి

- విజయవంతంగా శస్త్రచికిత్స
- ఆరోగ్యశ్రీలో ప్రభుత్వ వైద్యం
- వివరాలు వెల్లడించిన వైద్యులు



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న వైద్యులు, చిత్రంలో క్షేమంగా ఉన్న బాలికతో తండ్రి

కాకినాడ రూరల్: ఆ చిన్నారికి పుట్టకతో గుండె సంబంధిత సమస్య వచ్చింది. ఈ సమస్య తీవ్రం కావడంతో తల్లిదండ్రులు కొన్ని నెలలుగా ఆస్పత్రులు చుట్టూ వైద్యం కోసం తిరిగారు. కొందరు సర్జరీ చేయాలని, మరి కొందరు రూ.5 లక్షల వరకూ ఖర్చు అవుతుందని చెప్పడంతో చిన్నారి తల్లిదండ్రులు మదన పడ్డారు. చివరికి గుండె వద్ద ఏ విధమైన కోత, సర్జరీ లేకుండానే అత్యాధునిక వైద్యంతో పైసా ఖర్చు లేకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం పొందింది. పాప ప్రాణాలకు ఇబ్బంది లేకుండా కాకినాడ అచ్చంపేట జంక్షన్ వద్ద మెడికవర్ ఆస్పత్రిలో శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఇందుకు సంబంధించి వివరాలను శనివారం మెడికవర్ ఆస్పత్రిలో మీడియా సమావేశంలో పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ అల్లూరి అశోక్‌రాజు, కార్డియాలజీ వైద్యులు మాతా శ్రీనివాస్, పి.ప్రణవ్, నరేష్ వివరించారు. భీమవరం జిల్లా నరసాపురానికి చెందిన యాళ్ల బండి రామకృష్ణ కుమార్తె లక్ష్మి సౌమ్య (6) గుండెలో రంధ్రంతో బాధపడుతుంటే తమ వద్దకు వచ్చారని, సర్జరీ పద్ధతిలో కాకుండా మొట్టమొదటిసారిగా డివైస్ క్లోజర్ ప్రొసీజర్ ద్వారా చిన్నారి గుండెకు శస్త్ర చికిత్స విజయవంతంగా నిర్వహించామన్నారు. చిన్నారి గుండెలో ఏట్రియాల్ సెప్టల్ డిఫెక్ట్ అనే పెద్ద రంధ్రం ఉన్నట్టు నిర్ధారణ కావడంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రంధ్రం మూసివేశామన్నారు. రెండు రోజుల్లో బాలిక కోలుకుందన్నారు. ఆస్పత్రి హెడ్ సిద్ధారెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్‌లో అయితే బాలిక గుండె వైద్యం కోసం రూ.5 లక్షల వరకూ ఖర్చు అయ్యేదని, కానీ తమ ఆస్పత్రిలో రూపాయి కూడా ఖర్చు లేకుండా బాలికకు శస్త్రచికిత్స చేశామని, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య ఖర్చులు పూర్తిగా భరించిందన్నారు. బాలిక తండ్రి రామకృష్ణ మాట్లాడుతూ తనకు పాప, బాబు సంతానమని పాప ఒకటో తరగతి చదువుతుందన్నారు. బాలిక ఆరోగ్యం బాగోకపోతే చాలా ఆస్పత్రులకు తిరిగామని, ఒక వైద్యుడి సూచన మేరకు మెడికవర్ ఆస్పత్రికి రావడంతో ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా వైద్యం అందించారన్నారు. ఇందుకు వైద్యులతో పాటు సీఎం జగన్‌కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు.

చంద్రబాబు పోలీసులతో తన్నించినా

సహించిన ముద్రగడ

- ఆ అవమానాలన్నీ కాపుల కోసమే భరించిన సహనశీలి
- ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణరావు



ముద్రగడపై కొందరు నాయకులు చేస్తున్న విమర్శలను ఖండిస్తున్న ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు

అమలాపురం టౌన్: కాపుల హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం అని ఎమ్మెల్సీ, ఉభయ తెలుగు రాష్ట్రాల బీసీ కుల సంఘాల పోరాట కమిటీ కన్వీనర్ కుడుపూడి సూర్యనారాయణరావు అన్నారు. చంద్రబాబు తన ప్రభుత్వంలో పోలీసుల బూటు కాళ్లతో ముద్రగడ ఇంట్లో ఆడవారిని తన్నించి ఎన్నో అవమానాలకు గురిచేశారని గుర్తు చేశారు. పదవులకు, ప్రలోభాలకు ఏనాడూ లొంగకుండా తన ఆస్తిని హారతి కర్పూరంలా హరింప చేసుకుంటున్న ముద్రగడ ఈ అవమానాలు, ఇబ్బందులను కేవలం కాపుల హక్కుల సాధన కోసమే భరించారన్నారు. ఆయన ఎంతో సహనశీలి అని ఎమ్మెల్సీ అన్నారు. అమలాపురంలోని తన క్యాంపు కార్యాలయంలో బీసీ నాయకులతో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు ముద్రగడ త్యాగాల గురించి వివరించారు. అలాంటి నిస్వార్థ వ్యక్తి, అజాతశత్రువుపై కొందరు కాపు నాయకులు నేడు ఆరోపణలు, విమర్శలు చేయడం తగదని స్పష్టం చేశారు. పలు ఉద్యమాలు, పోరాటాలతో టీడీపీ ప్రభుత్వంలో చంద్రబాబు మెడలు వంచారని గుర్తు చేశారు. ఏటా కాపు విద్యార్థులకు రూ.2 వేల కోట్ల మేర స్కాలర్‌షిప్‌లు అందుతున్నాయంటే ముద్రగడ పోరాట ఫలితమేనని చెప్పారు. రాజకీయాలనే కాదు, ఉద్యమాలను కూడా హుందా నిర్వహించిన ముద్రగడపై కొందరు కాపు నాయకులు చేస్తున్న విమర్శలను ఆయన ఖండించారు. అలాంటి విలువలున్న ఉద్యమ నాయకుడు ముద్రగడ నేడు వైఎస్సార్ సీపీలోకి వచ్చేందుకు నిర్ణయించుకోవడం పట్ల ఎమ్మెల్సీతో పాటు బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన రాకను సమావేశం స్వాగతించింది. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టపర్తి నాగేంద్ర, పార్టీ లీగల్ సెల్ నాయకుడు కుడుపూడి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

బుచ్చయ్య చౌదరి క్షమాపణ చెప్పాలి



ధవళేశ్వరంలో విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైఎస్సార్ సీపీ మైనార్టీ సెల్ నాయకులు

ధవళేశ్వరం: నియోజకవర్గాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్న మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి వెంటనే క్షమాపణ చెప్పాలని ధవళేశ్వరం వైఎస్సార్ సీపీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం స్థానికంగా వైఎస్సార్ సీపీ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు డాక్టర్ తోరాటి ప్రభాకరరావు మాట్లాడుతూ అస్తవ్యస్తంగా ఉన్న పారిశుధ్య వ్యవస్థను గాడిలో పెడుతున్న మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటుతో ప్రజలే బుచ్చయ్యకు తగిన గుణపాఠం చెబుతారన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు ఎస్‌వీ శేఖర్, పుట్టా పరేష్‌నాథ్ తదితరులు మాట్లాడుతూ పదేళ్లుగా నియోజకవర్గాన్ని పట్టించుకోని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి మంత్రి వేణుగోపాలకృష్ణపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వైఎస్సార్ సీపీ నాయకులు సాధనాల చంద్రశేఖర్ (శివ), తలారి వరప్రసాద్, గరగ శ్రీనివాసరావు, షట్టర్ బాషా, బోడపాటి కుమార్, బర్రి కామేశ్వరరావు, మెండా రాజేష్, మిరప రమేష్, చాటకాల చంటి, మస్తాన్ బేగ్ పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

మంత్రి వేణుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి దిష్టిబొమ్మను ధవళేశ్వరంలో మైనారిటీ సంఘ నాయకులు దహనం చేశారు. పార్టీ మైనారిటీ సంఘ నాయకులు ఎండీ హమీద్ బాషా, కరీం బాషా (షట్టర్ బాషా) ఆధ్వర్యంలో స్థానిక క్వారీ సెంటర్‌లో ఆందోళన చేపట్టారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరీఫ్ మాట్లాడుతూ పదేళ్లుగా రూరల్ నియోజకవర్గంలో చెత్త పేరుకుపోతే ఎమ్మెల్యే బుచ్చయ్య పట్టించుకోలేదన్నారు. ఇప్పుడు సమస్యను పరిష్కరించి నియోజకవర్గాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్తున్న మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణని విమర్శించడం దారుణమన్నారు. రాష్ట్ర ముస్లిం ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ నిజాం, జిల్లా మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు హమీద్ బాషా మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుంటే ఓర్వలేని ఎమ్మెల్యే గోరంట్ల ఇటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ ఇబాదుల్లా ఖురేషి, మైనారిటీ సెల్ సీనియర్ నాయకుడు డాక్టర్ అలీ, చానా, జిల్లా మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రహీం, బాజీ పాల్గొన్నారు. కడియంలోనూ నాయకులు నిరసన చేపట్టారు.

వెంకన్న క్షేత్రం.. ఆధ్యాత్మిక శోభితం



ప్రత్యేక అలంకరణలో వాడపల్లి వేంకటేశ్వరస్వామి

ఆత్రేయపురం: దినదిన ప్రవర్ధమానంగా.. ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న వాడపల్లి క్షేత్రం శనివారం భక్తజనంతో శోభిల్లింది.. ఆ వేంకటేశ్వరుడిని దర్శించుకున్న భక్తుల మది పులకించింది.. కోనసీమ తిరుపతిగా ఖ్యాతికెక్కిన వాడపల్లి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారి ఆలయం కిక్కిరిసింది. ఉదయం నుంచీ అధిక సంఖ్యలో భక్తులు గౌతమీ గోదావరిలో స్నానాలు ఆచరించారు. పూర్ణాలంకరణలో ఉన్న స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ఆవరణలోని వేంకటేశ్వరస్వామి క్షేత్ర పాలకుడు అన్నపూర్ణా సమేత విశ్వేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి, ఏడు వారాల నోము ఆచరిస్తున్న భక్తులు తరలిరావడంతో అంతటా గోవింద నామస్మరణ మార్మోగింది. ఈ ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈఓ భూపతిరాజు కిశోర్‌కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, సిబ్బంది పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఈఓ కిశోర్ కుమార్ మాట్లాడుతూ స్వామివారి ప్రత్యేక దర్శనం, అన్నప్రసాద విరాళాలు, వివిధ సేవలు, లడ్డూ విక్రయం, విరాళాలు, ఆన్‌లైన్ ద్వారా సుమారు రూ.41.22 లక్షల ఆదాయం సమకూరిందన్నారు. ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

यूनियन बैंक Union Bank of India యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

బుజ పనుమల శాఖ, డి.నెం.9-15-1/1, వెంకట రమణ షాపింగ్ కాంప్లెక్స్, లక్ష్మీ నారాయణ థియేటర్ దగ్గర, తాడేపల్లిగూడెం-534102. ఫోన్: 08818-225625. ఇ-మెయిల్: arb.tadepalligudem@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)

[illegible]

ఇ-వేలం తేది మరియు సమయం: 27.03.2024 మ॥ 12.00 గం. నుండి సా॥ 5.00 గం.వరకు
(10 నిముషాల అపరిమిత కాల పొడిగింపుతో) ధరావత్తు సమర్పణ: తేది.26.03.2024 సా॥ 4.00 గం॥ల వరకు

[illegible] https://www.ibapi.in, www.mstcecommerce.com [illegible] www.unionbankofindia.co.in [illegible] ఫోన్ నెం.08818-225625, ఇ-మెయిల్: arb.tadepalligudem@unionbankofindia.bank [illegible]

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) / రూల్ 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు [illegible]

తేది: 07.03.2024, ప్రదేశం: తాడేపల్లిగూడెం సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బుజ పనుమల శాఖ, తాడేపల్లిగూడెం-534102

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ Inter Bi.P.C. Pass! Join BPT (Doctor) & B.Sc. MLT Courses in Minerva, Prathipadu, Kakinada Dist., Dr. YSRUHS & APSAHP Council Recognised. ✆ : 73864 86669, 80741 36818 [R-253]

■ టెన్త్, ఇంటర్ వన్ సిట్టింగ్ రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిలయిన వారికి కట్టుకునే అవకాశం. డిగ్రీ & పీజీ, సైన్స్ & ఆర్ట్స్, MBA, B.Li.Sc. నాగార్జున, ఆంధ్ర, వెంకటేశ్వర యూనివర్సిటీల ఎగ్జామ్స్ అన్నీ మా కాకతీయ విద్యాసంస్థలలో జరుగును. 100% పాస్. అడ్మిషన్లు జరుగుచున్నవి. కాకినాడ దగ్గరలో గల గొల్లపాలెం, రాజమండ్రి, ఆత్రేయపురం. ఫోన్: 99494 82757, 98495 82043 [V-2417]

Real Estate

FLAT FOR SALE

■ RJY స్థానిక బాలాజీపేట రామకృష్ణ నగర్ మరియు స్థానిక బొమ్మూరు గ్రామంలో నేతాజీ నగర్‌లో గల గ్రూప్ హౌస్ నందు E/W ఫేసింగ్ గల 2B/R ఫ్లాట్స్ అమ్మకము. SFT రూ.3,000/-లకే ✆ : 70756 99344, 90002 54511 [R-6602]

HOUSE FOR SALE

■ కాకినాడ రూరల్ గంగనాపల్లిలో అండర్ కన్‌స్ట్రక్షన్ 150 గజాలు E/F, నార్త్ ఈస్ట్ 140 గజాలు 2BHK హౌస్‌లు అమ్మకమునకు కలవు. సెల్: 89191 23679, 95533 21860 [R-266]

BUILDING FOR SALE

■ కాకినాడ APSP దగ్గరలో 155 చ॥గ॥ గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న S/F బిల్డింగ్ కారు పార్కింగ్‌తో అమ్మకానికి కలదు. 7337551001, 9951133859 [C-1242725]

■ మాధవపట్నం సాయిబాబా గుడి దగ్గర S/E కార్నర్‌లో 130 గజాలు బిల్డింగ్ గృహ ప్రవేశంకు సిద్ధంగా ఉంది. & జగన్నాథ ఆశ్రమం దగ్గర North/F 140 గజాలులో 2 బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్ జరుగుచున్నవి. ఫోన్: 73372 75557, 99482 25333 [V-2420]

LAND FOR SALE

■ పొలం అమ్మబడును. మండపేట దగ్గర మాచవరం ఊరికి దగ్గరలో సర్వే నెంబరు 457/11, మాగాణి భూమి 1 ఎకరం అమ్మకంనకు కలదు. ✆ : 99080 12172, 73829 69748 [R-6603]

■ రాజమండ్రి ఎయిర్‌పోర్టు దగ్గర లే-అవుట్ లో 100 గజములు సైట్లు గజం రూ.350000/-లకే అమ్మకం. సంప్రదించండి. 9515382999 [C-1242740]

PLOT FOR SALE

■ రాజమండ్రి – కోలమూరు, ఉదయ్ నగర్ లేఅవుట్‌లో 300 చ॥గ॥ S/W/F, E/F గల Plots అమ్మకమునకు కలదు. Cont: ✆ : 93979 00402 [R-1184327]

■ పెద్దాపురం గుడ్రాల సెంటర్, జగ్గంపేట రోడ్‌లో 90x100 స్థలము అమ్మకము. కత్తిపూడి హైవేకి 8 ఎకరాలు భూమి అమ్మకం మరియు కాకినాడ, తూరంగి సూర్యనగర్‌లో W/F బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ : 95500 58067 [R-264]

TO-LET

■ కాకినాడ అచ్చంపేట గోకుల్ గార్డెన్స్ దగ్గరలో 2BHK ఇండివిడ్యువల్ ఇల్లు అన్ని సౌకర్యాలు, కార్‌పార్కింగ్‌తో అద్దెకు కలదు. ✆ : 85006 69730, 92907 77625 [R-2107]

Services

BUSINESS OFFER



■ we are ready to invest longterm Projects All Over The world: + 91 8754809650 [HA-7026]

ASTROLOGY

■ ఓం శక్తి జ్యోతిష్యాలయం: వ్యవసాయం, వ్యాపారం, ఉద్యోగం, చదువు, ప్రేమ, పెళ్లి, సంతానం, విదేశీయానం, రాజకీయం, ధనం ఇంకా ఎటువంటి సమస్యలకైనా 9 రోజులలో శాశ్వత పరిష్కారం. వశీకరణ స్పెషలిస్ట్ గురూజీ: దుర్గాప్రసాద్ రాజు – 9849957621 [W-1200997]



ALCOHOL



■ త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి త్రాగే వారికి తెలియకుండా మా ఆయుర్వేదిక మందుతో మాన్పించవచ్చు సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. [HA-899]

TOURS & TRAVELS

■ అయోధ్య, కాశీ, నైమిశారణ్యం రైలుయాత్ర. 5.8.24 తేది. 6రోజులు. 10999/-. రామేశ్వరం. నవగ్రహ ఆలయాలు 8.4.24 తేది. 6రోజులు. 9999/-. కె.వాసు. నెల్లూరు. 94913 40504. [HA-23209]

Wanted

■ ఇంటి వద్దనే ఉంటూ ఆక్వామార్కెటింగ్ కోసం ఫోన్ ద్వారా కాల్స్ మాట్లాడుటకు మెసేజీలు ఫార్వార్డ్ చేయుటకు అభ్యర్థులు (M/F) కావలెను. పార్ట్‌టైమ్ 5K & ఫుల్ టైమ్ 15K ✆ : 91434 44888 [R-1151715]

■ కాకినాడ సిటీలో ఇంటిపని,వంటపని చేయుటకు 50 సంవత్సరాల లోపు ఇంట్లోనే ఉంటూ బాదరబందిలేని స్త్రీ అభ్యర్థిని కావలెను. సంప్రదించండి. ✆ : 0884-2362015, 93908 07320 [R-2106]

■ RJYలో ఆఫీస్ & ఇంటిపనికి హిందూ స్త్రీ కావలెను. భోజనం + వసతితో రూ॥ 8 వేలు జీతం. ఫీల్డ్ వర్క్‌కు అదనంగా 2 వేలు+ పెట్రోల్ ఏర్పాటు. వ్రాయడం వస్తే చాలు. 93900 60136 [R-351]

■ రాజమండ్రి టి.నగర్‌లో ఉన్న ప్రముఖ మిల్క్ డైరీ కార్ఖాణలో పనిచేయుటకు యువకులు కావలెను. వయసు 18–30 సం॥ విద్యా అర్హత అవసరము లేదు. ✆ : 92465 50443 [R-1184334]

■ హైదరాబాదులో మా ఇంట్లోనే ఉండి వంట పని చేయుటకు 35 సం॥లు నుండి 50 వయస్సు గల ఏ బాదర బందీ లేని స్త్రీ కావలెను. ✆ : 90638 51568, 88865 50044 [R-250]

■ ప్రముఖ వ్యాపార సంస్థలో శాలరీ / కమీషన్ పద్ధతిపై పనిచేయుటకు మార్కెటింగ్ మేనేజర్స్ కావలెను. M/F రిటైర్డ్ ఎంప్లాయిస్ 45 సం॥ పైన. T/C apply. సంప్ర॥ 9177 08 2541, 7337 5858 53 [R-4687]

■ కాకినాడ నగరంలో ప్రముఖ పెట్రోల్ బంకు నందు (కాకినాడ ప్రాంతంవారు మాత్రమే) పనిచేయుటకు పంప్ బాయ్స్ మరియు గర్ల్స్, రిటైర్డ్ అయిన వ్యక్తి సూపర్‌వైజర్‌గా కావలెను, ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ : 98496 33555 [R-2108]

■ గుంటూరు వద్ద అడ్వకేట్ ఆఫీసులో ఉండి పని చేయుటకు అనుభవమున్న డ్రైవరు మరియు జూనియర్ లాయరు కావలెను. రూము సౌకర్యం + జీతం 20-25వేలు ✆ 8106719134 / 9346928964 [G-781749]

■ ఈశ్వర్ హోంకేర్ సర్వీస్ Hyd 24గం॥లు, వృద్ధులు పేషెంట్లు, పిల్లలను చూసుకొనుటకు ఇంటి/వంట పనికి స్త్రీ/పు లు కావలెను. ఫ్రీ వసతి + భోజనం జీ: 16,000/- Ph: 8977641099/ 8985115277 [H-799811]

■ అంజన్న హోంకేర్‌లో పెద్దవారికి సేవ చేయుటకు Exp. స్త్రీ/ పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 18,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hydలో. ఫోన్: 9966568882, 9963489661 [HA-1304]

■ పైడాకాలేజీ పటవలలో పని చేయుటకు Tele-Callers, Computer Operators కావలెను. జీతం: 10K-15K. ఫోన్ నెంబర్ : 7382456539 [HA-09713]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ: 18K. Ph: 9160900024 /9640400073 [HA-1320]

■ కస్టమర్ సేవ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు ఆయా, నర్సులు, వంట చేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15000-40000, ఫ్రీ రూమ్ + భోజనం, HYD. ఫోన్: 7995365999. [HA-1334]

■ సెక్యూరిటీ గార్డ్స్ రాజానగరం, వక్షద్వారబంధం, 12 గం॥ డ్యూటీ 13 వేలు, అనపర్తి సె॥గార్డ్స్, సూపర్‌వైజర్, 8 గం॥ జీతం: 12 వేల నుండి 14 వేలు, దూబచర్ల సె॥గార్డ్స్. ఫోన్: 9548112112. [H-801684]

■ హైదరాబాదులో పని చేయుటకు మంచి భార్యభర్తలు కావలెను. భర్త వాచ్‌మెన్‌గా, భార్య ఇంటి పని చేయుటకు కావలెను. వసతి సౌకర్యం ఇవ్వబడును. జీతం : రూ.22,000 (ఇద్దరికి) కాంటాక్ట్ ✆ : 93905 44165, 91213 79595 [R-4688]

■ B.Sc.,Nurse / GNM కావలెను. రిజిస్టర్డ్ సర్టిఫికేట్ ఉండవలెను. సంప్రదించండి: నయన ఐ కేర్, శ్రీనగర్, భానుగుడి, కాకినాడ – 3, ఇంటర్వ్యూ : 11-03-2024 (సోమవారం) మ॥ 12 గం॥ నుండి 4 గం॥ వరకు. [R-15699]

■ Greyfriars Institutions Dondapudi Wanted Lecturers, Science - Physics, Chemistry, Mathematics, Zoology and Botany. Arts - Economics, Commerce, Civics and History.Languages - Telugu, Sanskrit and English Contact - 94947 75101 [P- 192871]

■ Wanted ONLY experienced Receptionist Female, having computer knowledge to work at Sri Laasya Hospital, Gandhinagar, Kakinada. 8.45 AM to 4.45 PM. Salary negotiable. (depends on experience and pleasing attitude.) Call/ Whatsapp 88860 66888 your resume. [R-15697]

■ VIPల ఇళ్ళ వద్దనే ఉండి పెద్దవారిని, వృద్ధులను చూసుకొనుటకు సర్టిఫైడ్ నర్సులు, కేర్ టేకర్స్ (M/F), ఆయాలు విజయవాడకి కావలెను. మంచి జీతం + వసతి + భోజనం. ✆ 91608 35559, 98850 25559 [B-709]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్స్ కలవు. మీ పేరు, అడ్రస్ కాల్ / వాట్సప్ చేయగలరు. 90596 63584, 95026 15217. [M-1233878]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్ నాలుగు లైన్లకు రూ.: 400/- అదనపు లైనుకు రూ.: 90/- GST 5% Extra

రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838, తుని - 90109 67896, జగ్గంపేట - 99482 85589 యానాం - 90101 11140, అమలాపురం-9705347414, 9705346456, 9848648081, 9010299082, మండపేట: సెల్: 99516 02941, 08855-233559, రామచంద్రపురం: సెల్: 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010



వైరల్

డ్రోన్ దీదీ

హరియాణాకు చెందిన షర్మిల యాదవ్ పెద్ద చదువులు చదువుకోవాలని కల కన్నది. అయితే ఇంటర్మీడియేట్ పూర్తికాగానే 'ఇక చాలు' అన్నారు తల్లిదండ్రులు. పెళ్లి అయిన తరువాత కుటుంబ బాధ్యతల్లో తలమునకలైనప్పటికీ షర్మిలకు చదువుపై ఉన్న ఇష్టం మాత్రం పోలేదు. 'డ్రోన్ సిస్టర్' ప్రోగ్రాంలో భాగంగా మహిళలకు డ్రోన్ పైలట్ ట్రైనింగ్ ఇస్తున్నారని తెలుసుకున్న షర్మిల ట్రైనింగ్ కోర్సులో చేరింది. ఫస్ట్ టెస్ట్‌లో ఫెయిల్ అయింది. ఆ సమయంలో కుటుంబ సభ్యులు 'మరో ప్రయత్నం చెయ్యి' అని ప్రోత్సహించారు. సెకండ్ టైమ్ టెస్ట్ పాస్ అయిన షర్మిల ఇప్పుడు సర్టిఫైడ్ డ్రోన్ పైలట్‌గా గుర్తింపు పొందింది. ఎలాంటి టెక్నికల్ బ్యాక్‌గ్రౌండ్ లేకపోయినా మాస్టరింగ్ కంట్రోల్స్, హైట్ అండ్ స్పీడ్ రీడింగ్, స్మూత్ టేక్-ఆఫ్, ల్యాండింగ్స్...మొదలైన సాంకేతిక విషయాలపై అవగాహన ఏర్పర్చుకుంది. ఇప్పుడు ఆమెను అందరూ 'డ్రోన్ దీదీ' అని పిలుస్తున్నారు. వ్యవసాయానికి సంబంధించిన పనుల్లో డ్రోన్ పైలట్‌గా చేతి నిండా పనితో మంచి ఆదాయన్ని అర్జిస్తోంది. వ్యవసాయ భూముల్లో షర్మిల యాదవ్ డ్రోన్ ఆపరేట్ చేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

ఈ కార్యక్రమాన్ని మీకు సమర్పిస్తున్నవారు...

యూట్యూబ్ 'సిల్వర్ ప్లే బటన్'ను సొంతం చేసుకోవడం అనేది అంత వీజీ కాదు. లక్ష మంది సబ్‌స్క్రైబర్‌లు ఉన్న కంటెంట్ క్రియేటర్‌లకు యూట్యూబ్ ప్రతిష్ఠాత్మకమైన సిల్వర్ ప్లే బటన్ సొంతం అవుతుంది. అయితే పాకిస్థాన్‌లోని గిల్గిత్-బల్టిస్థాన్ ప్రాంతంలోని ఖప్లూ నగరానికి చెందిన మహ్మద్ సిరాజ్ అనే పిల్లాడు మాత్రం తన యూట్యూబ్ చానల్ 'సిరాజీ విలేజ్ వ్లోగ్స్'తో 'సిల్వర్ ప్లే బటన్'ను అవలీలగా సాధించాడు. సిరాజ్ చానల్‌కు లక్షమంది సబ్‌స్క్రైబర్‌లు ఉన్నారు. చెల్లి ముస్కాన్ ఇతర కుటుంబ సభ్యులతో కలిసి సిరాజ్ చేసిన వీడియోలు పాపులర్ అయ్యాయి. యూట్యూబ్ సిల్వర్ ప్లే బటన్‌ను సిరాజ్ అన్‌బాక్సింగ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో వైరల్ అయింది.



అమ్మా, నాన్న ఆనంద విహారం



ఇన్‌స్టాగ్రామ్ యూజర్ వివేక్ వాఘ్ సర్‌ప్రైజ్ ట్రావెల్ ప్లాన్‌తో తల్లిదండ్రులను ఆశ్చర్యానందాలకు గురి చేశాడు. 'ఫ్లైయిట్‌లో మనం జైపూర్‌కు వెళుతున్నాం' అని చెప్పి తల్లిదండ్రులను ఎయిర్‌పోర్ట్‌కు తీసుకెళ్లాడు. పాస్‌పోర్ట్‌లను వారి చేతికి అందిస్తూ ఆఖరులో అసలు విషయం చెప్పాడు. తాము వెళుతున్నది జైపూర్ కాదని సింగపూర్‌కు అని తెలుసుకున్న వివేక్ తల్లిదండ్రులు ఆనందంలో మునిగిపోయారు. ఇది వారికి తొలి అంతర్జాతీయ ప్రయాణం. 'సీ దెయిర్ రియాక్షన్... సర్‌ప్రైజ్ ట్రిప్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన ఈ వీడియో మూడు లక్షలకు పైగా వ్యూస్‌ను సొంతం చేసుకుంది.

సోషల్ మీడియా యూజర్‌లు, సెలబ్రిటీలు ఈ వీడియోను చూసి ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. యాక్టర్ జై భానుశాలి 'బ్రాడ్ సన్. విషయం తెలిసిన తరువాత మీ తండ్రి ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్ నాకు ఎంతగానో నచ్చింది. మా అబ్బాయి మమ్మల్ని సింగపూర్ తీసుకువెళ్లాడు అని ఆయన గర్వంగా స్నేహితులతో చెప్పుకోవచ్చు' అని కామెంట్ పెట్టారు.

ఏ డే ఇన్ మై లైఫ్...



గూగుల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సలోని రకహోలియా 'ఏ డే ఇన్ మై లైఫ్ ఎట్ గూగుల్' కాప్షన్‌తో పోస్ట్ చేసిన వీడియో 2.4 మిలియన్‌ల వ్యూస్‌ను దక్కించుకుంది. ఉదయం ఇంటి నుంచి బయలుదేరడం నుంచి గూగుల్ ఆఫీసులోకి అడుగు పెట్టడం, చెక్ అప్‌డేట్స్, బ్రేక్ ఫాస్ట్, ప్లాన్ ఫర్ ది డే అండ్ వర్క్, గెట్ సమ్ వాటర్ అండ్ స్నాక్స్, కోడ్ అండ్ అటెండింగ్ మీటింగ్స్, కొద్ది సమయం పుస్తకం చదవడం, టేబుల్ టెన్నిస్ ఆడడం, వర్క్ చేస్తూ స్నాక్స్, కాఫీ ఆస్వాదించడం. వర్క్‌కోడ్, డిజైన్, డిస్కస్, మ్యూజిక్ రూమ్‌లో కొద్దిసేపు గడపడం, జిమ్‌లో కొద్దిసేపు ఎక్సర్‌సైజ్, కోడింగ్ సెషన్‌లు, సాయంత్రం ఆఫీసు నుంచి తిరిగి ఇంటికి వెళ్లడం...ఇలాంటి దృశ్యాలెన్నో ఈ వీడియోలో కనిపిస్తాయి. ఆఫీస్ జిమ్‌లో క్విక్ వర్కవుట్ సెషన్‌లాంటి వెల్-టైమ్‌డ్ బ్రేక్స్‌ను ఈ వీడియో హైలైట్ చేస్తుంది.

ఇచట డిజిటల్ ఆమ్లెట్ డిజిటల్ పరోటా వేయబడును

అమ్లెట్లు ఎచట వేసెదరు? ఆలూ పరాట ఎక్కడ తయారుచేసెదరు?' అనే ప్రశ్నలకు 'ఇవి కూడా ప్రశ్నలేనా. స్టవ్ మీద ఉన్న పెనంపై వేస్తారు. చేస్తారు' అంటాం. అయితే ఒక టెక్ కంటెంట్ క్రియేటర్ మాత్రం మనం చెప్పే జవాబును మార్చే ప్రయత్నంలో ఉన్నాడు. సదరు ఈ క్రియేటర్ కంప్యూటర్ 'సిపియు'పై ఆమ్లెట్ వేశాడు. ఆ తరువాత మినీ పరోటా తయారుచేశాడు. వైరల్ అవుతున్న ఈ వీడియోను చూసి 'డిజిటల్ ఆమ్లెట్లు-పరోటాలు వచ్చేశాయి' అని మురిసిపోతున్నారు ప్రేక్షకమహాశయులు.



ఆహా...పోహా



ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది బ్లాగర్స్ మన దేశానికి వచ్చి స్థానికులతో హాయిగా కలిసిపోతారు. ఆ జ్ఞాపకాల వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తుంటారు. తాజాగా మన దేశానికి వచ్చిన రష్యన్ బ్లాగర్ చుగురోవా వీడియో వైరల్ అయింది. మహారాష్ట్రలోని చిన్నపాటి హోటల్‌కి వెళ్లిన చుగురోవా అక్కడ ఉన్న సూర్యవన్షి అనే మహిళను 'నమస్తే దీదీ' పలకరించి 'ఏం చేస్తున్నారు?' అని అడిగింది. 'పోహ' (అటుకుల ఉప్మా) అని చెప్పింది సూర్యవన్షి.

'నాకు కూడా నేర్పించరా?' అని చుగురోవా అడగగానే ఓకే చెప్పింది సూర్య. సూర్య డైరెక్షన్‌లో టమాటాలు, ఉల్లిగడ్డలు, పచ్చిమిర్చి...మొదలైనవి తరగడం నుంచి పెనంలో వేడి నూనెలో వేయడం వరకు ఎన్నో చేసి 'పోహ' ప్రాజెక్ట్‌ను విజయవంతంగా పూర్తి చేసింది చుగురోవా. ఆ తరువాత 'పోహ తినండి....వోన్లీ ఇరవై రూపాయలు మాత్రమే' అని హిందీలో అరిచింది. 'నమస్తే దోస్తో' కాప్షన్స్‌తో 'మేకింగ్ పోహ' వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది చుగురోవా.

మై ఛాయిస్!



భారతీయ మహిళలకు కుర్తాలు ఇష్టమైన దుస్తులు. వృత్తిరీత్యా టీషర్ట్‌లు ధరించడం అందరికీ సౌకర్యం కాకపోవచ్చు. అందుకే 'విమెన్స్ డే' సందర్భంగా జొమాటో తన మహిళా డెలివరీ పార్టనర్లకు ఎర్ర కుర్తాలను బహూకరించింది. ఇకపై వారు డ్యూటీలో నచ్చిన టీ షర్ట్‌గాని, కుర్తా గాని ధరించవచ్చు. ఈ సందర్భంగా చేసిన ప్రమోషన్ యాడ్ ఇంటర్‌నెట్‌లో కుతూహలం రేపుతోంది.

జొమాటోలో దేశమంతా మూడున్నర లక్షల మంది డెలివరీ పార్టనర్లు ఉన్నారు. అంటే ఫుడ్ డెలివరీ చేసే బోయ్‌లు. వీరిలో స్త్రీలు కేవలం 1500 నుంచి 2000 మంది మాత్రమే ఉన్నారు. టూ వీలర్ మీద వేళకాని వేళలో తిరగాల్సి రావడం వల్ల ఇదొక ఛాలెంజింగ్ జాబ్ అయ్యింది మహిళలకు. అయినప్పటికీ సవాలుగా తీసుకుని వందల ఆర్డర్లు డెలివరీ చేస్తున్న జొమాటో మహిళలు ఉన్నారు. వృత్తిరీత్యా వారు టీషర్ట్ ధరించాల్సి ఉంటుంది. అది అందరికీ సౌకర్యం కాకపోవచ్చు. అందుకే జొమాటో మొన్నటి విమెన్స్ డే రోజు కుర్తాలు బహూకరించింది. 'మీ చాయిస్. మీరు టీషర్ట్ వేసుకోవచ్చు లేదంటే కుర్తాలు వేసుకోవచ్చు' అని చెప్పింది. ఇందుకోసం ప్రమోషన్ యాడ్ చేస్తే మహిళా డెలివరీ పార్టనర్‌లు ఉత్సాహంగా పాల్గొన్నారు. 'జేబులున్న కుర్తా నాకు నచ్చింది' అని ఒక మహిళ చెప్పింది. 'ఫోటోలు బాగా తీయండి' అని మరో మహిళ ఉత్సాహపడింది. 'పదండి అందరం మనాలి వెళ్దాం' అని మరో మహిళ ఉత్సాహ పరిచింది. కొత్త ఉపాధి మార్గంలో వెరవక నడిచే వీరందరినీ చూసి నెటిజన్లు హర్షం వ్యక్తం చేశారు. దేశీయ దుస్తుల్లో బాగున్నారంటూ కితాబిచ్చారు.

హెల్త్

ఈ నెల 14న
వరల్డ్ కిడ్నీ డే



రకరకాల కిడ్నీ సమస్యలూ... పరిష్కారాలు!




ఇది వేసవి. డీ-హైడ్రేషన్‌కు గురయ్యే కాలం. సాధారణంగా మూత్రపిండాల్లో (కిడ్నీల్లో) రాళ్లు వేసవిలో తరచూ బయటపడుతుంటాయి కాబట్టి ఈ సమస్యకు వేసవిని ఓ సీజన్‌గా పరిగణిస్తుంటారు. పైగా ఈనెల 14వ తేదీ 'వరల్డ్ కిడ్నీ డే' సందర్భంగా మూత్రపిండాల్లో రాళ్లలాంటి సాధారణ సమస్యలు మొదలుకొని, సీకేడీ వంటి మూత్రపిండాలకు సంబంధించిన అనేక సమస్యలూ, వాటి పరిష్కారాలపై అవగాహన కోసమే ఈ కథనాలు.

కిడ్నీలలో రాళ్లు...

కిడ్నీలో రాళ్ల ఎంత సాధారణ సమస్య అంటే ఒకరి 70 ఏళ్ల జీవిత కాలంలో 20% మంది పురుషుల్లో, 10% మంది మహిళల్లో ఏదో ఒక దశలో అవి కనిపిస్తాయి. అయితే రాళ్లు రావడమన్నది పురుషుల్లో ఎక్కువ. వాటి వల్ల కిడ్నీ దెబ్బతిని, కిడ్నీ ఫెయిల్యూర్‌కు దారితీసి, జీవితాంతం డయాలసిస్ మీద ఉండాల్సిన పరిస్థితి వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వాటి గురించి తెలుసుకుని, కిడ్నీలో రాళ్లు ఏర్పడేందుకు అవకాశమున్నవారు జాగ్రత్త వహించాల్సిన అవసరముంది.

రాళ్లూ... రకాలు...

మన ఆహారంలో, తాగే పానీయాల్లో క్యాల్షియమ్ వంటి అనేక ఖనిజాలూ, లవణాలు ఉంటాయి. జీవక్రియలు జరిగే సమయంలో ఆగ్జలేట్స్, యూరిక్ యాసిడ్, సిస్టయిన్ వంటి స్ఫటికాలు ఏర్పడవచ్చు. అలాగే ఇంకొందరిలో రాళ్లు రూపొందే ప్రక్రియను అరికట్టే సిట్రేట్‌లు తక్కువగా ఉండవచ్చు. అలాంటివారితో పాటు... నీళ్లు తక్కువగా తాగే వారిలో లవణాలన్నీ ఒకేచోట కేంద్రీకృతమై క్రమంగా గట్టిబడి రాయిలా మారేందుకు అవకాశాలు ఎక్కువ. దేహంలోని వడపోత ప్రక్రియ అంతా కిడ్నీలో జరుగుతుంది కాబట్టి ఇక్కడ రాళ్లు ఏర్పడే అవకాశాలెక్కువ.



కిడ్నీరాళ్లలో ప్రధానమైనవి కాల్షియమ్ ఆగ్జలేట్స్ (70 – 80%). మిగతావి క్యాల్షియమ్ ఫాస్ఫేట్, యూరిక్ యాసిడ్, సిస్టెయిన్స్ వంటివి. ఇక ట్రిపుల్ ఫాస్ఫేట్‌గా పేరున్న మెగ్నీషియమ్, అమోనియమ్ ఫాస్ఫేట్‌లతో తయారయ్యే స్ట్రువైట్ అనే రాళ్లు చాలా అరుదుగా, పెద్దగా ఏర్పడతాయి. దాంతో స్ట్రువైట్ రాళ్లతో కిడ్నీ ఫెయిల్యూర్‌కు అవకాశాలు ఎక్కువ. అంతేకాదు... కొన్నిసార్లు యూరిన్ ఇన్ఫెక్షన్ బాధితుల్లో 'ప్రోటియస్ వల్గారిస్' అనే బ్యాక్టీరియా కారణంగా కూడా స్ట్రువైట్ రాళ్లు ఏర్పడి, మరింత సంక్లిష్టతలకూ, ప్రమాదాలకూ దారితీసే అవకాశముంది.

ఎవరిలో ఎక్కువ...?

◆ నీళ్లు చాలా తక్కువగా తాగేవాళ్లలో ◆ ఉప్పు ఎక్కువగా తీసుకునేవారిలో ◆ మాంసాహారాలూ, చక్కెరలు ఎక్కువగా తినేవారిలో ◆ ఊబకాయం ఉన్నవారిలో ◆ డయాబెటిస్, పేగు వ్యాధులు లాంటి సమస్యలు ఉన్నవారిలో ◆ క్రోన్స్ డిసీజ్, ఇన్‌ఫ్లమేటరీ బవెల్ సిండ్రోమ్, యూరిక్ యాసిడ్ మోతాదులు ఎక్కువగా పెరిగే గౌట్, పాలీసిస్టిక్ కిడ్నీ డిసీజ్, రీనల్ ట్యూబ్యులార్ అసిడోసిస్, హైపర్‌పారాథైరాయిడిజమ్ వంటి సమస్యలున్న వారిలో ◆ సిప్రోఫ్లాక్సిన్ వంటి కొన్ని యాంటీబయాటిక్స్, సల్ఫా డ్రగ్స్, హెచ్ఐవీ మందులు వాడే వాళ్లతో పాటు, బరువు తగ్గడానికి బేరియాట్రిక్ సర్జరీ (అందులోనూ రూక్స్-ఎన్-వై గ్యాస్ట్రిక్ బైపాస్) చేయించుకున్నవారిలో.

లక్షణాలు...

నడుము లేదా వీపువైపు ఉరఃపంజరం కింది భాగంలో భరించలేనంత తీవ్రమైన నొప్పి. ఒక్కోసారి ఈ నొప్పి పక్కలకూ, కిందివైపునకూ, పొట్ట వైపునకూ, కొందరు పురుషుల్లో వృషణాల సంచివైపునకూ పాకుతుంది. ఇది అలలు అలలుగా వస్తూ పోతూ ఉంటుంది. నొప్పితో పాటు... ◆ వికారం లేదా వాంతులు ◆ జ్వరం ◆ మూత్రంలో రక్తం కనిపించడం ◆ మూత్రవిసర్జనలో మంట ◆ కొందరిలో రాయి కారణంగా మూత్రం వస్తున్న ఫీలింగ్ ఉన్నప్పటికీ, రాయి అడ్డుపడుతుండటం వల్ల మూత్ర విసర్జన జరగకపోవచ్చు. ఇలాంటి వాళ్లలో మూత్రం ఆగి, ఆగి చుక్కలు చుక్కలుగా పడుతుండవచ్చు.

అరుదుగా కొందరిలో ఎలాంటి లక్షణాలూ ఉండవు. కానీ మరేదో సమస్యతో డాక్టర్ దగ్గరికి వచ్చి, పరీక్షలు చేయించినప్పుడు చాలా పెద్దరాయి కారణంగా అప్పటికే కిడ్నీ చాలావరకు చెడిపోయిన సందర్భాలూ ఉన్నాయి.

నిర్ధారణ...

మూత్రపిండాలు, యురేటర్, బ్లాడర్‌ల సీటీ స్కాన్, ఎక్స్-రే, అవసరాన్ని బట్టి అల్ట్రాసౌండ్ స్కానింగ్ వంటి పరీక్షలతో కిడ్నీలో రాళ్లను కనుగొంటారు. కొన్నిసార్లు మూత్రపరీక్ష, కిడ్నీ ఫంక్షన్ పరీక్ష అవసరం కావచ్చు.

చికిత్స...

◆ రోజుకు కనీసం 3 నుంచి 4 లీటర్ల నీరు తాగమని బాధితులకు సూచిస్తుంటారు. దాంతో రాయి రూపొందడానికి వీల్లేకుండా లవణాలు ఎప్పటికప్పుడు మూత్రంలో కొట్టుకుపోవడంతో పాటు... కొన్నిసార్లు రాయి దానంతట అదే బయటపడేందుకు అవకాశముంటుంది. ◆ ఉప్పు, మాంసాహారం తగ్గించమని సూచిస్తుంటారు. అలాగే కొందరిలో రాయి ఏర్పడటానికి దోహదం చేసే పాలకూర, టమాటాకు దూరంగా ఉండమని సూచిస్తారు. ఇది కేవలం కిడ్నీలో రాయి ఏర్పడేందుకు అవకాశమున్నవారికి మాత్రమే. మిగతా ఆరోగ్యవంతులు వీటిని నిరభ్యంతరంగా తీసుకోవచ్చు.

ఇక శస్త్రచికిత్సల విషయానికి వస్తే...

◆ **యురేటరోస్కోపిక్ రిమూవల్ :** ఎండోస్కోప్ సహాయంతో బ్లాడర్‌లోకీ, కిడ్నీ నుంచి బ్లాడర్ వరకు ఉండే నాళాలైన యురేటర్లలోంచి ఈ ప్రక్రియ ద్వారా రాళ్లు తొలగిస్తారు.

◆ **ఎక్స్‌ట్రా కార్పోరియల్ షాక్ వేవ్ లిథోట్రిప్సీ :** రాళ్లు పెద్దవిగా ఉంటే ఈ షాక్ వేవ్స్ సహాయంతో వాటిని చిన్న చిన్న ముక్కలుగా /పౌడర్‌గా పొడిపొడి చేస్తారు. దాంతో రాళ్ల పౌడర్ మూత్రంలో వెళ్లిపోతుంది.

◆ **పర్క్యుటేనియస్ నెఫ్రోలిథోటమీ (పీసీఎన్ఎల్) :** ఈ ప్రక్రియలో నడుం పక్క భాగం నుంచి కిడ్నీలోకి ఒక పైప్‌ను రాయి ఉన్నచోటికి పంపి, ఆ పైప్ ద్వారా రాయిని బయటకు తీసుకొస్తారు.

క్రానిక్ కిడ్నీ డిసీజ్ -సీకేడీ

క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ)కి మొదటి కారణం మధుమేహం, రెండోది దీర్ఘకాలిక రక్తపోటు. మూడో కారణం గ్లోమరులార్ డిసీజ్. ఈ సమస్య ఉన్నవారిలో మూత్రంలో ప్రోటీన్ ఎక్కువగా పోతుంటుంది. ఫలితంగా కాళ్లవాపు, ముఖం వాచినట్లుగా ఉండటం, మూత్రం నురగలా రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కొందరిలో కారణాలేమీ లేకుండానే కిడ్నీలు దెబ్బతినవచ్చు. కిడ్నీలోని మూత్రనాళాలను దెబ్బతీసే ఇంటస్టిషియల్ వ్యాధులు, కొన్ని జన్యుపరమైన జబ్బులు, ఇన్ఫెక్షన్లు, కొన్నిసార్లు కిడ్నీలో రాళ్లు కూడా క్రానిక్ కిడ్నీ డిసీజ్ (సీకేడీ)కి కారణం. అయితే ఈ కారణాలన్నింటిలోనూ డయాబెటిస్, హైబీపీ వల్లనే 70– 80 శాతం కిడ్నీవ్యాధికి దారితీస్తాయి.

ఎవరెవరిలో... ఎందువల్ల : చిన్నపిల్లల్లో సీకేడీ ఉందంటే అది జన్యుపరమైన జబ్బుల వల్ల వచ్చిందేమోనని చూడాలి. మధ్యవయసు వారిలోనైతే... ఇందుకు అదుపులో లేని డయాబెటిస్, అధిక రక్తపోటు కారణమని అనుమానించాలి.

లక్షణాలు : వికారం / ఆగకుండా వాంతులు ◆ ఎప్పుడూ నీరసంగా ఉండటం,


◆ కాళ్లవాపులు, ◆ ముఖం వాపు, ◆ ఆకలి తగ్గడం ◆ ఊపిరి అందకపోవడం / ఆయాసం ◆ రాత్రివేళ మూత్రం కోసం ఎక్కువగా నిద్రలేవాల్సి రావడం, మూత్రం చుక్కలు చుక్కలుగా తక్కువగా రావడం, ◆ మూత్రంలో రక్తస్రావం... వంటి లక్షణాలు ఉంటాయి. ఇవన్నీ కిడ్నీలు 50 శాతం దెబ్బతిన్న తర్వాతే బయటపడవచ్చు.

చికిత్స : క్రమం తప్పకుండా డయాలసిస్ చేయించుకోగలిగినప్పుడు కిడ్నీ బాధితులు ఓ సాధారణ వ్యక్తి జీవించినంత కాలం జీవించవచ్చు. డయాలసిస్‌లో రెండు రకాలు. మొదటిది హీమో డయాలసిస్; రెండోది పెరిటోనియల్ డయాలసిస్.


హీమో డయాలసిస్ : ఇది యంత్రం ద్వారా రక్తాన్ని శుద్ధి చేసే ప్రక్రియ. వారానికి మూడు సార్లు రోజు విడిచి రోజు డయాలసిస్ కేంద్రానికి వెళ్లి చేయించుకోవాలి. ఈ ప్రక్రియకు నాలుగు గంటలు పడుతుంది.

పెరిటోనియల్ డయాలసిస్: ఇది ఇంట్లోనే చేసుకునే డయాలసిస్. దీన్నే 'కంటిన్యువస్ అంబులేటరీ పెరిటోనియల్ డయాలసిస్' (సీఏపీడీ) అని కూడా అంటారు.

కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స : కిడ్నీ తొంభై శాతం పాడైనప్పుడు మాత్రమే కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సను చివరి ఆప్షన్‌గా డాక్టర్లు సూచిస్తారు.



డాక్టర్ కిరణ్ కుమార్ ముక్కు,
కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్.



డయాలసిస్ ప్రతీకాత్మక చిత్రం

కిడ్నీలను పదిలంగా కాపాడుకోవాలంటే...



◆ డయాబెటిస్, హైబీపీ ఉన్నవారు కచ్చితంగా వాటిని నియంత్రణలో ఉంచుకోవాలి. మధుమేహం ఉన్నవారు మూడు నెలలకోసారి హెచ్‌బీఏ1సీ పరీక్షను చేయిస్తూ... రీడింగ్స్ 6.5 కంటే తక్కువగా ఉండేలా చూసుకోవాలి. హైబీపీ ఉన్నవారు తమ బీపీని 130/80 ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. ◆ రక్తంలో కొవ్వులు, కొలెస్ట్రాల్ పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇందుకు కొవ్వులు ఎక్కువగా ఉండే మాంసాహారం తక్కువగా తీసుకుంటూ... శాకాహారం, ఆకుకూరలను ఎక్కువగా తీసుకోవాలి. ◆ మన ఆహారంలో ఉప్పును చాలా తక్కువగా తీసుకోవాలి. ఉప్పు ఎక్కువ మోతాదులో ఉండే బేకరీ ఐటమ్స్, పచ్చళ్లు, అప్పడాలు, నిల్వ ఆహారాలకు దూరంగా ఉండాలి. ◆ ఆగ్జలేట్స్ ఎక్కువగా ఉండే గింజ ధాన్యాలు, సోయా బీన్స్, చాక్లెట్ల వంటి వాటిని తగ్గించాలి. ◆ క్యాల్షియం సప్లిమెంట్లను కూడా తగిన మోతాదులో ఉండేలా చూసుకోవాలి. అలాగే క్యాల్షియం సిట్రేట్‌కు కిడ్నీలో రాళ్లు ఏర్పడకుండా నివారించే లక్షణం ఉంది. నిమ్మజాతి పండ్లు, ఆరెంజ్ జ్యూస్ వంటివాటివి డాక్టర్ల సూచనల మేరకు తీసుకోవాలి. ◆ అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గించుకోవాలి. ◆ పొగతాగడం పూర్తిగా మానేయాలి. ◆ ఆల్కహాల్ వల్ల ఎక్కువసార్లు మూత్రవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంది. దాంతో దేహంలో నీళ్లు తగ్గి డీహైడ్రేషన్‌కు గురవుతాయి. ఇవి మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడడానికి అవకాశమిస్తుంది. కాబట్టి ఆల్కహాల్ పూర్తిగా మానేయాలి. కూల్‌డ్రింక్స్‌కూ దూరంగా ఉండటం మంచిది. ◆ ఏవైనా మందులు లేదా విష పదార్థాలు ఒంట్లోకి రాగానే వాటిని విరిచేసి, వడపోసి బయటకు పంపే బాధ్యతలు కాలేయం, కిడ్నీలవే. నొప్పి నివారణ మందుల వంటి కొన్ని ఔషధాలు దీర్ఘకాలంలో కిడ్నీలను దెబ్బ తీసే అవకాశం ఉన్నందున డాక్టర్ సలహాలు, సూచనలు లేకుండా ఏ రకమైన 'ఓవర్ ద కౌంటర్ డ్రగ్స్' వాడకూడదు. ◆ మూత్రం ఇన్ఫెక్షన్స్‌ని సరైన పద్ధతిలో, సరైన మందులతో, సరైన సమయంలో వైద్యం చేయించుకుని, పూర్తిగా తగ్గేలా చూసుకోవాలి.

